ప్రజాశక్తి

ఆదివారం 29 అక్టోబర్ 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

'భగవంత్ కేసరి' టీమ్ సందడి

విజయవాడలో భగవంత్ కేసరి చిత్ర యూనిట్ శనివారం సందడి చేసింది. డైరెక్టర్ అనిల్, కథానాయిక శ్రీలీలతో పాటు పలువురు చిత్ర విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వార్త 8లో

ఆలయాలు మూసివేత



రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం నుంచి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని పలు దేవాలయాలను మూసివేశారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన విజయవాడ దుర్గగుడిలో సాయంత్రం 6.30 గంటలకు ఆలయ తలుపులు మూసివేశారు. 29న వేకువజామున మూడు గంటలకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలకు కవాట ఉద్ఘటన అనంతరం స్నపనాభిషేకం, హారతి నిర్వహించనున్నారు. దుర్గగుడిలో ఆదివారం ఉదయం నిర్వహించే సుప్రభాత సేవ, వస్త్రసేవ, ఖడ్గమాలార్చన నిలుపుదల చేశారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి యాత్రికులను అనుమతించడంతో పాటు ఇతర ఆర్జిత సేవలు యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్

ప్రత్యామ్నాయం వైపు మొగ్గ

- ఎన్‌టిఆర్ జిల్లాలో పెరిగిన పప్పు దినుసుల పంటలు
- మొక్కజొన్న 98 శాతం సాగు



ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

సాగు నీటి ఎద్దడి వల్ల వరి కంటే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గ చూపుతున్నారు. మొక్కజొన్నతో పాటు కందులు, పెసలు, వేరుశనగ వంటి పంటలు పండించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఎన్టీఆర్ జిల్లాలో ఆహార ధాన్యాల పంటల కంటే పప్పు దినుసులు, వేరుశనగ సాగు పెరిగింది. వరి సాగు 83శాతానికి పరిమితం కాగా పప్పుదినుసుల పంటలు 107 శాతానికి, వేరుశనగ సాగు 122 శాతానికి పెరిగాయి. గత రెండేళ్లుగా ఇదే రకంగా వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో కందులు 97హెక్టార్లలోను, పెసలు 388, మొక్కజొన్న 366 హెక్టార్లలోను అదనంగా సాగు పెరిగింది. రాగులు, సజ్జలు, జొన్నలు వంటి ముతక ధాన్యాల సాగు కూడా పెరిగింది. గతేడాది కంటే సుమారు 364హెక్టార్లలో వీటిని సాగు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా మొక్క జొన్న సాధారణ సాగు విస్తీర్ణం 3345 హెక్టార్లు వరకు ఉంటుంది. గతేడాది 2907 హెక్టార్లలో మొక్క జొన్న సాగు చేపట్టారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అది ఇంకా పెరిగింది. 3273 హెక్టార్ల వరకు పెరిగింది. అంటే మొత్తం సాగు భూమిలో 98 శాతం వరకు విస్తీర్ణం పెరిగింది. ఇక రాగులు, జొన్నలు, సజ్జలు వంటి ముతక ధాన్యాల పంటల సాగు కూడా ఈ ఏడాది బాగా పెరిగింది. వీటి సాధారణ సాగు 3352 హెక్టార్ల వరకు ఉండగా గతేడాది 2909 హెక్టార్ల లోను, ఈ ఏడాది సుమారు 3273 హెక్టార్లలో సాగు చేపట్టారు. అంటే మొత్తం 98 శాతం వరకు సాగు చేపట్టారు. అలాగే పెసర పంట సోయింగ్ విస్తీర్ణం కూడా పెరిగింది. సుమారు 3321 హెక్టార్లలో ఈ పంట సాధారణ సాగుకు అవకాశం ఉండగా పోయిన సంవత్సరం 2658 హెక్టార్లలో ఈ పంటను వేయగా ఈ ఏడాది 2996 హెక్టార్లకు విస్తరించింది. అంటే 90 శాతం వరకు సాగు పెరిగింది. ఈ పంటలతో పోల్చితే కందుల సాధారణ సాగు (మిగతా 6లో)

ఆరుగురి జీవితాల్లో వెలుగు

- రోడ్డుప్రమాదానికి గురైన యువకుడు బ్రెయిన్‌డెడ్
- 'ఆయుష్'లో అవయవదానం
- గ్రీన్‌ఛానల్ ద్వారా తిరుపతికి గుండె తరలింపు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ, గన్నవరం

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడి గుండెను గ్రీన్ ఛానల్ ద్వారా





వివరాలు తెలియజేస్తున్న డాక్టర్ యార్లగడ్డ

తిరుపతికి తరలించినట్లు ఆయుష్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ డాక్టర్ యార్లగడ్డ రమేష్‌బాబు తెలిపారు. శనివారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చినముత్తేవి గ్రామం మొవ్వ మండలంకు చెందిన 23 సంవత్సరాల యువకుడు ఆరుగురు జీవితాల్లో వెలుగులు నింపుతూ అవయవదానంతో అమరుడయ్యారన్నారు. ఈ నెల 25వ తేదీన రాత్రి తొమ్మిది గంటల సమయంలో నిడుమోలు గ్రామంలో పని ముగించుకుని తన ఊరు వెళ్లడానికి యువకుడు మచిలీపట్నం విజయవాడ రహదారి దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొందని తెలిపారు. ఈ ప్రమాదంలో తలకు బలైమన గాయమైన యువకుడిని విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారన్నారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందించిన (మిగతా 6లో)

250 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-కంచికచర్ల: అక్రమంగా తరలిస్తున్న గంజాయిని కంచికచర్ల మండలం కీసర టోల్‌గేట్ సమీపంలో శనివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ వైపు వెళ్లే వాహనంలో



భారీగా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కీసర టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్‌ను పోలీసులు తనిఖీ చేయగా 250 కిలోల గంజాయిని గుర్తించారు. పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ముగ్గురు హర్యానాకు చెందిన హిమాన్షు బాటి, అజిత్ యాదవ్, బిరియాన్ష్ బాటిలను విచారించగా విశాఖపట్నం నుండి హర్యానాకు గంజాయి తరలిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి, కంటైనర్ వాహనాన్ని సీజ్ చేసి, ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

పట్టుదలతోనే విజయం



విజయవాడలోని సిద్ధార్థ ఐఎఎస్ అకాడమీలో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్టు, సిద్ధార్థ ఐఎఎస్ అకాడమి ఆధ్వర్యాన సిసిఎల్ఎ సెక్రటరీ ఎండి ఇంతియాజ్, వేదికపై ఎమ్మెల్సీ లక్ష్మణరావు, పౌర సరఫరాల ఎండి జి.వీరపాండియన్ తదితరులు

- ప్రతి అభ్యర్థి సిలబస్‌పై పట్టు సాధించాలి
- గ్రూప్ పరీక్షలపై అవగాహనా సదస్సులో వక్తలు

వార్త మెయిన్‌లో

ఉచిత భోజనం



భోజనం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఆదిమల్ల గామయ్య మృతిచెందగా ఆ కుటుంబానికి రాజన్న ఉచిత భోజనశాల నుండి భోజనం అందజేశారు. రాజన్న ఉచిత భోజనంలో వివాహాలు చేసుకునే పేద కుటుంబాలకు, మృతిచెందిన వారి కుటుంబాలకు సైతం వంద మందికి భోజనం అందజేస్తున్నారు.

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 6వ వార్డు టెలిఫోన్ కాలనీకి చెందిన రేగండ్ల పుల్లారావు మనవరాలు శనివారం మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వాహకులు మైనేని రాధాకష్ణకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు 100 మందికి భోజనాలను మైనేని రాధాకష్ణ, బొందిలి బాలాజీ సింగ్‌ల చేతులు మీదుగా అందజేశారు.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి : ఎంఎల్‌ఎ



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ జగన్మోహన్‌రావు

ప్రజాశక్తి - నందిగామ : కోనాయపాలెం - తుర్లపాడు గ్రామాల్లో "గడపగడపకు- మన ప్రభుత్వం" పూర్తవడంతో ఆయా గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. గుర్తించిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు జగనన్న ప్రభుత్వం సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ దష్టికి తీసుకువచ్చిన సమస్యలకు ప్రాధాన్యమిచ్చి, ఆయా పనులకు తీర్మానం చేయించి జిజిఎంపి పనుల్లో నిధులు మంజూరు చేయించి త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సాంకేతిక కారణాల వలన సంక్షేమ పథకాలు రాలేదని తెలిపిన అర్హుల వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అడిగిన రోడ్లు, డ్రైన్ల, కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రణాళికలను త్వరితగతిన రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.

నేడు డివిడెండ్లు పంపిణీ



ప్రజాశక్తి - గంపలగూడెం : నేడు సభ్యులకు డివిడెండ్లుపంపిణీ చేయడం జరుగుతుందని తిరువూరు, గంపలగూడెం, ఏ కొండూరు మండలాల ఉపాధ్యాయ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కుంభగిరి రాంబాబు తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు తిరువూరులో గల ఆ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డివిడెండ్లు (లాభాలు) పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి సభ్యుడు పాల్గొనాలని రాంబాబు కోరారు.

విరాళం

గంపలగూడెం :మండలంలో పెనుగొలను గ్రామ శివారు మిట్ట గుట్టలో వెలసిల్లు తున్న శ్రీ శేషాచల శ్రీనివాస స్వామి ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మితమవుతుంది. ఈ నిర్మాణానికి పెనుగోలను శివారు గ్రామమైన చల్ల గుండ్లవారిపాలెంకు చెందిన బొల్లారెడ్డి నాగి రెడ్డి, అంజలి దంపతులు 50 వేలు విరాళం అందజేశారు. శనివారం ఆలయ ప్రాంగణంలో చైర్మన్ జొన్నలగడ్డ ప్రతాపరెడ్డికి అందజేశారు.

ఒప్పో ఎ79 విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పండుగల సందర్భంగా ఒప్పో సరికొత్తగా ఎ79 స్మార్ట్ ఫోన్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు ఒప్పో మార్కెటింగ్ ప్రతినిధి కుమార్‌రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీమియం 5జి కోరుకునే వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని దీనిని రూపొందించినట్లు తెలిపారు. సొగసైన డిజైన్, మృదువైన పనితీరు దీని ప్రత్యేకత అన్నారు. ఒక రోజు పాటు ఉండే ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీ ఉంటుందన్నారు. దీని ధర రూ.19,999లుగా నిర్ణయించారని ఈ నెల 28వ తేదీ నుండి ఒప్పో షోరూమ్‌లతో పాటు అన్ని రిటైల్ అవుట్‌లెట్లలోనూ లభ్యమవుతుందని తెలిపారు.

డాగీ విల్లీ పెట్ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం

జ్యోతిప్రజ్వలన చేస్తున్న వెలంపల్లి



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : డాగి విల్లీ పెట్ బోర్డింగ్ సెంటర్‌ను విజయవాడ నగరంలో మొట్ట మొదటిసారిగా పటమట విజయనగర్ కాలనీలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, పెనమలూరు శాసన సభ్యులు కొలుసు పార్థసారధి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాగీ విల్లీ వ్యవస్థాపకులు, సిఇఒ అమృత వర్షిణి మాట్లాడుతూ ఈ రోజుల్లో పెంపుడు కుక్కలను ప్రతి వారు తమ కుటుంబ సభ్యులులాగా భావిస్తున్నారని అన్నారు. బయటకు వెళ్లేటపుడు వాటిని తీసుకువెళ్లలేని పరిస్థితుల్లో డాగివిల్లీలో వాటిని ఉంచొచ్చని తెలిపారు. ప్రధానంగా తమ వద్ద కేగ్ ఫ్రీ బోర్డింగ్ సదుపాయం ఉందన్నారు. డాగీ విల్లాలో కేగ్ అనే పదమే వినపడదని, ప్రతి కుక్కని ఇంట్లో ఉంచినట్లే స్వేచ్ఛగా తిరగనిస్తామని, వాటి వాటి సైజుల ప్రకారంగా వేరు వేరు గదులలో ఉంచుతామని అన్నారు. ఎప్పటికపుడు పెట్ పేరెంట్స్‌కి తమ తమ పెట్స్ యొక్క వీడియోలు, ఫోటోలు, వాట్సాప్ ద్వారా పంపిస్తామని అన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న యుటిఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుగంచిప్రోలు మండల శాఖ నూతన కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శులు పళ్లెం లీలా పాల్గొన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు చాగర్ల రామారావు అధ్యక్షులు, ఎమ్‌డి జిలాని, కోశాధికారిగా నల్లపునేని సుబ్రహ్మణ్య స్వామి సహాధ్యక్షులుగా షేక్ ప్రైమర్ సాహెబ్, మహిళా అధ్యక్షురాలుగా ఎన్.కుసుమలత కోశాధికారి ఎలగందు కిషోర్, కార్యదర్శులుగా బిట్ట వెంకటరమణ, బివిఆర్.నాయక్ రవీందర్, డి.దానయ్య ఎం.రామ తులశమ్మ బి.రాములు, పాము నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎండి జిల్లాని పుల్లయ్య సుబ్రహ్మణ్య స్వామి చెవుగాని శ్రీనివాసరావు పళ్లెం లీలా నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పిఎఫ్ పార్టీ ఫైనల్స్, పిఎఫ్ లోన్స్‌ను, ఎపి జిఎల్‌ఐ లోన్స్‌ను, యాంకాస్మెంట్ పెండింగ్ బకాయిలను, ఎపి జి ఎల్ ఐ అదనపు ప్రీమియం బాండ్ల కొరకు అర్జీ పెట్టుకున్న ఉపాధ్యాయులకు గత సంవత్సర కాలంలో పెండింగ్‌లో ఉన్నందున సత్వరమే చర్యలు చేపట్టి బాండ్స్ జనరేట్ చేయించాలని సమావేశంలో తీర్మానించారు. **ప్రజాశక్తి - మైలవరం :** యుటిఎఫ్ మైలవరం మండల ప్రధాన కార్యదర్శిగా వాడపల్లి వసంతరావు, అధ్యక్షులుగా ఎం.తిరుపతిరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక గాంధీ గ్రంథాలయంలో యుటిఎఫ్ మండల శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే ద్వారానే పరిష్కారం అవుతాయి అన్నారు. నిరంతరం ఉపాధ్యాయ సమస్యల గురించి యుటిఎఫ్ పోరాడుతూనే ఉందన్నారు. యుటిఎఫ్ గౌరవాధ్యక్షులుగా బి.పవన్, సహాధ్యక్షులుగా బి.బాలాజీ, సహాధ్యక్షురాలిగా ఎం.శ్రీలక్ష్మి, కోశాధికారిగా జి.రామకష్ణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ముత్తయ్య, జిల్లా కార్యదర్శులు రత్న కమల్, కే గంగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుందరయ్య

గడపగడపకూ సంక్షేమ పథకాలు



స్థానిక మహిళలతో మాట్లాడుతున్న సామినేని

పెనుగంచిప్రోలు : రాష్ట్రంలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి గడప గడపకు వైసిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు వంటి అంశాలపై ప్రజలతో మాట్లాడుతూ ముందుకు సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, జెడ్పీటీసీ నాగమణి ఎంపీపీ గాంధీ మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవి కుమార్, నరసింహారావు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడిని ఖండిస్తూ నిరసన



కంచికచర్ల బస్టాండ్‌లో నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం సిఐటియు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కావలిలో విధుల్లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్‌పై పలువురు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ కంచికచర్ల బస్టాండ్‌లో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సోమేశ్వరావు, అధ్యక్షుడు గోపి నాయక్, సిఐటియు నాయకులు బెజ్జం భూషణ్ మాట్లాడుతూ విజయవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కావలి నుంచి విజయవాడకు వెళ్తుంది. కావలిలోని ట్రంకురోడ్డులో ఆర్టీసీ బస్సు డ్రైవర్ రాంసింగ్ తన ముందున్న ద్విచక్ర వాహనాన్ని అడ్డు తీయాలంటూ హారన్ మోగించాడు. దీంతో ఆ ద్విచక్రవాహనదారుడు వాదనకు వచ్చాడు. అనంతరం అక్కడే ఉన్న పోలీసులు వారికి సర్దిచెప్పి పంపించారు. ఈ విషయాన్ని ఆ వాహనదారుడు తన మిత్రులకు చెప్పడంతో 14 మంది ఆర్టీసీ బస్సును వెంబడించారు. పట్టణ శివార్లలోని మద్దూరుపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల వద్ద అడ్డుకున్నారు. డ్రైవర్‌ను దుర్భాషలాడుతూ తీవ్రంగా గాయపరిచారు. ఈ ఉదంతాన్ని బస్సులోని ఓ ప్రయాణికుడు తన ఫోన్‌లో వీడియో తీస్తుండగా అతనిపైనా దాడికి పాల్పడి చరవాణిని ధ్వంసం చేశారు. ఆర్టీసీ డ్రైవర్‌పై మూకుమ్మడి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాసిం, మాదవ్, గోపి, భాషా, మస్తాన్, ఖాజా, సుధాకర్, డ్రైవర్లు, కండక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.



విజిలెన్స్ కమిటీ సభ్యులుగా రామకృష్ణ, కోటేశ్వరరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సబ్ డివిజనల్ లెవెల్ విజిలెన్స్ కమిటీ సభ్యులను స్థానిక స్వచ్ఛంద సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అభినందించారు. శనివారం తనని మర్యాద పూర్వకంగా కలవడానికి విచ్చేసిన విజిలెన్స్ కమిటీ సభ్యులు జగ్గయ్యపేటకు చెందిన సిహెచ్.కోటేశ్వరరావు, పెనుగంచి ప్రోలుకు చెందిన కే రామకష్ణ లను ఆయన అభినంద నలు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, పిఓఎ యాక్ట్ 1989 అమలకు కషి చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు సహకరించిన స్థానిక ప్రజాప్రతి నిధులకు, అధికారులకు, కర్లపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు.



క్యూలైన్లో యాత్రికులు

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి సలహాదారు

ప్రజాశక్తి, వన్ టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను శనివారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్‌అండ్‌డి చైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు, డా.జి.సతీష్ రెడ్డి వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీఅమ్మవారి దర్శనం కల్పించారు.

దర్శనానికి తరలివచ్చిన యాత్రికులు

దుర్గగుడికి తరలి వచ్చిన భక్తులు. శనివారం కావటంతో అమ్మవారి దర్శనానికి లైన్లలో వేచి ఉన్నారు. అయితే భవానీల రాక తగ్గింది.

వ్యవసాయంలో మెళకువలు పాటించాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి రైతు మెలకువ కలిగి వ్యవసాయాన్ని చేయాలని ఎన్టీఆర్ జిల్లా వనరుల (విజయవాడ) అధికారి బి.సత్యవతి తెలిపారు. మండలంలోని గోసవీడు గ్రామంలో శనివారం రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యవతి మాట్లాడుతూ వ్యవసాయంలో విత్తనాలు కొనే ముందు అన్ని విషయాలు పరిశీలిం చాలని, తదుపరి నీటి యాజమాన్య పద్ధతులు సంపూర్తిగా తెలుసుకొని వ్యవసాయం చేసినట్లయితే రైతుకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కందిమల్ల ప్రశాంత్ పాల్గొని మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి బి సాయి శ్రీ, గ్రామ సహాయకులు ఎం ఆరోగ్య రావు రైతుల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి బి.సత్యవతి

రక్తదాతలు ఆదర్శవంతులు : ఎస్‌పి



రక్తదాన శిబిరం పరిశీలిస్తున్న ఎస్‌పి జాషువా

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ భూమి మీద ప్రత్యామ్నాయంగా తయారు చేయలేనివి ఏదైనా ఉన్నదంటే అది మానవ రక్తమేనని, అలాంటి రక్తం దానం చేస్తున్న ప్రతి ఒక్కరు ఆదర్శ వంతులేనని జిల్లా ఎస్పీ పి జాషువా కొనియాడారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా స్పందన సమావేశ మందిరంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ జాషువా మాట్లాడుతూ సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని , అలాంటి ప్రత్యామ్నాయం లేని రక్తం దానం చేయడానికి ఉత్సాహం కనబరుస్తున్న పోలీస్ సిబ్బంది అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతుందని అలాగే ఎంతోమందికి ఆదర్శవంతులని పోలీస్ సిబ్బందిని కొనియాడారు. అలాగే క్షణం తీరిక లేకుండా నిర్వహించే విధుల కారణంగా ఎంతోమంది పోలీసు అధికారులు ,సిబ్బంది వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరైన సమయానికి వైద్య పరీక్షలు నిర్వహించు కోకపోవడం వలన అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ ఉంటారని అన్నారు. అలాకాకుండా సంవత్సరంలో రెండుసార్లు పూర్తి వైద్య పరీక్షలు చేయించుకుంటే ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం గూర్చి తెలుసుకుంటూ దానికి అనుగుణంగా వైద్య చికిత్సలు తీసుకుంటూ ఉండాలని సూచించారు. అన్నీ ఉన్నా ఆరోగ్యం లేకుంటే ఏమీ చేయలేమని, మన ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం కూడా పరిరక్షించు కుంటూ ఉంటే జీవితంలో అన్ని సాధించినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ శ్రీహరిబాబు , ఏ ఆర్ అడిషనల్ ఎస్పి ఎస్ వి డి ప్రసాద్ , బందరు డిఎస్పి వై మాధవ రెడ్డి ,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

యువకుడు అరెస్టు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి పంచాయతీ లోని బోడగుంట గ్రామానికి చెందిన బిల్లపాటి హేమ గత కొద్ది రోజులక్రితం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అవనిగడ్డ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హేమ, ఎడ్లలంకకు చెందిన బందెల సాంబశివరావు వేధింపుల వలన ఆత్మహత్య చేసుకుందని మోపిదేవి ఇన్చార్జ్ ఎస్సై కుడిపూడి శ్రీనివాస్ తెలిపారు. తొలుత 174 సెక్షన్ ప్రకారం అనుమానాస్పద మతి కింద కేసు నమోదు చేయగా, పూర్తి స్థాయిలో విచారణ జరిపి, 306 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, నిందితుడు సాంబశివరావును రిమాండుకు తరలించినట్లు యస్.ఐ శ్రీనివాస్ వెల్లడించారు.

గోరంట్లపై టిడిపి నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ టిడిపి నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. టిడిపి ఆనిగడ్డ మండల అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఆధ్వర్యంలో శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలపై పోలీసు శాఖ విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, అవనిగడ్డ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు. మండలి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు



టిడిపి నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం : చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా గన్నవరంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్మోహనరెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని దానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు పై మోపినవన్నీ తప్పుడు ఆరోపణలు, అక్రమ కేసులు అని ప్రజలకు తెలిసిపోయిందని, అందుకే రాష్ట్రంలోని ప్రజలందరూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, దొంతు చిన్న, గన్నవరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మండలంలోని ధూళిపూడిపాలెం లో బాబుతో నేను కార్యక్రమంలో పామర్రు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలు ముక్కలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, కాకర్ల సుబ్రహ్మణ్యం, కాగల సురేష్ గుళ్లపూడి సురేష్, కొండలరావు, లక్ష్మీనారాయణ, కొల్లూరు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : శాంతి నిమిత్తం అన్నదానం చేయడం అభినందనీయమని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక దనియలపేట లోని పణవాశ్రమాలో స్థైర్యానంద సరస్వతి అధ్వర్యంలో దసరా శరన్నవరాత్రులు పూర్తయిన సందర్భంగా అమ్మవారి శాంతి నిమిత్తం పౌర్ణమిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెనిగండ్ల రాము పాల్గొని అన్నదానన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న వెనిగండ్ల రాము

అంబటిపై దాడి హేయం : ఎంఎల్‌ఎ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఖమ్మంలో శుక్రవారం జలవనుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పై టిడిపి నాయకులు దాడి చేసి దుర్భాషలాడడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ బాబు మాట్లాడారు మంత్రిపై దుర్భాషలాడింది చాలక గన్‌మెన్లతో తాము దాడి చేయించినట్లు మాట్లాడడానికి టిడిపి నాయకులకు సిగ్గుండాలి అన్నారు. కష్ణా గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జొన్నలు ఇంచార్జ్ నరసింహారావు కుమారుడు వివాహ నిశ్చితార్థం కోసం మంత్రి రాంబాబు, తాను ఖమ్మం వెళుతుండగా కళ్యాణ మండపం సమీపంలో ఒక సామాజిక వర్గానికి చెందిన కొంతమంది టిడిపి నాయకులు కార్యకర్తలు దాడి చేసేందుకు ప్రయత్నించడం తగదన్నారు. ఇలాంటి దిగజారుడు పనులు చేయడం ఎక్కడైనా జరిగిందా అని ప్రశ్నించారు. ఇటీవల జనసేన పార్టీ వారు తమ పార్టీ వారు ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడికి వచ్చిన సందర్భంలో గొడవకు వచ్చిన జనసేన కార్యకర్తలను నాయకులను తమ పార్టీ వాళ్ళు అడ్డుకున్న సందర్భంగా ఘర్షణ పడకుండా తాను నివారిస్తే తాను కర్రలు పట్టుకొని రౌడీయిజం చేసినట్లు టిడిపి జనసేన నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందని అందుకే జనసేన ను అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు టిడిపి వారు ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీ దేవి, అవనిగడ్డ, నాగాయలంక జడ్పిటిసిలు చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వర రావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు



బాలికలకు సూచనలు చేస్తున్న సివిల్ జడ్జ్ గోపీనాథ్

చట్టాల పట్ల అవగాహన ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి లంక గోపినాథ్ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగహం 2 ,బాలికల వసతి గృహాలను శనివారం సందర్శించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జడ్జి మాట్లాడారు. అక్కడ వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాగా చదివి తల్లిదండ్రులకు వారి గ్రామానికి ఈ దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కర్ర సుధాకర్, ఏపీపీ సిహెచ్ వి ప్రసాద్, దామెర్ల నాగరాజు, మొవ్వ న్యాయవాదులు కొండపల్లి వేణుగోపాలరావు పాల్గొన్నారు

ఎండిన పంటలు పరిశీలన



ఎండిన పొలాలు పరిశీలిస్తున్న వర్ల కుమార్‌రాజా

ప్రజాశక్తి పెదపారుపూడి : రైతులకు నీరివ్వలేని ప్రభుత్వం, ఎమ్మెల్యేలు ఉండి ఏం లాభమని తెలుగుదేశం పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా దుయ్యబట్టారు. శనివారం పెదపారుపూడి మండలం మోపర్రు గ్రామంలో నెర్రెలు చీలిన పంట పొలాలను పరిశీలించారు. పొట్టదశలో ఉండే పంటకు నీరు లేక, నేల నెర్రెలు చీలుతుంటే రైతులు కన్నీరు పెట్టుకునే దయనీయ స్థితికి ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అసమర్థతే కారణమన్నారు. కంకులు పడే సమయంలో నీరు లేకపోవడంతో పొలాలు ఎండిపోయి, రైతులు కన్నీరు పెడుతున్నారని, మూడు రోజుల్లో నీరిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఎక్కడున్నాడని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకి ఇసుక, మట్టి మాఫియాలతో జేబులు నింపుకోవడంపై ఉండే శ్రద్ధ ప్రజలపై లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉజ్జినేని అనిల్ , జూపల్లి రాజేష్ , నాగినేని కార్తీక్ , జూపల్లి రవిశంకర్ , జూపల్లి చిట్టిబాబు , వంగ నాగరాజు , నాగినేని వంశి , నాగినేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.



వాసవీ సేవా ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : హనుమాన్ జంక్షన్ వాసవి సేవా ట్రస్ట్ కు గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ విరాళంగా ప్రకటించిన ఐదు లక్షల రూపాయలను శనివారం హనుమాన్‌జంక్షన్‌లోని వాసవి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే సహచరులు ఓలుపల్లి రంగా చేతుల మీదుగా ట్రస్టు సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పైడి సుధాకర్ పర్యవేక్షణలో వాసవి సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ వెత్సా వెంకటేశ్వరరావు,సెక్రెటరీ నారికమల్లి ప్రసాద్, ట్రెజరర్ గార్లపాటి రామకష్ణ, కళ్యాణ మండపం ప్రెసిడెంట్ చామర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం లయన్ జంగం మోహనరావు సతీమణి జంగం నళినిబాయి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60మంది వృద్ధులకు అన్నదానం, వస్త్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బోర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో వై పి సి ప్రసాద్, విజయ్ బాబు, శ్రీధర్, పెరుమాళ్, సింగం శెట్టి ఆదినారాయణ, సిహెచ్ రాజా, సత్తిరాజు, శివప్రసాద్, పొట్లూరి రవి, పోలవరపు వెంకటరావు, దాతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు : సిఐ

ప్రజాశక్తి -మైలవరం త్వరలో తెలంగాణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని మైలవరం సర్కిల్ ఎసిపి ఎం.రమేష్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు శనివారం సాయంత్రం మైలవరం పిఎస్ పరిధిలోని సమీకత అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను సందర్శించి సిబ్బందికి అవగాహన కల్పించారు. మరుసుమల్లి గ్రామంలో కార్డాన్ సెర్చ్ నిర్వహించి స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎసిపి ఎం.రమేష్ మాట్లాడుతూ జూదక్రీడలు నిర్వహించిన, మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు వివరాలు తెలపాలని తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని సరిహద్దు గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన రెడ్డి, పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కంచికచర్ల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన సంస్కరణల కారణంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరుతూ నవంబర్ 8న తలపెట్టిన కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థలు బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపి నాయక్ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగంలో ఉన్న వాటిని ప్రైవేటీకరణ చేయడం జరిగిందని, దీనిలో భాగంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు మాధవ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


గిరిప్రదక్షిణలో పాల్గొన్న యాత్రికులు

గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయం ఆధ్వర్యంలో శనివారం పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, సహాయ కార్యనిర్వాహణాధికారి పి.చంద్రశేఖర్, ఆలయ అధికారులు పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాళ నత్యాలు తదితర సాంస్కతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తూ యాత్రికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున వ్యవసాయాధికారి సురేష్

ఈ క్రాప్ జాబితాపై గ్రామ సభ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఖరీఫ్ 2023కి సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ లిస్ట్‌పై మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కూనప రాజుపర్వ, నరుకుల్ల పాడు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి రెంటపల్లి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఈక్రాప్ లిస్ట్ పరిశీలించుకుని అభ్యంతరాలు వున్నట్లయితే ఆయా రైతు భరోసా కేంద్రాల్లో అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. ఈ అభ్యంతరాలను స్వీకరించుటకు ఈ నెల 30 ఆఖరి తేదీ అని తెలిపారు. గ్రామ సభల్లో ఈక్రాప్ చేయించుకున్న ప్రతి రైతు పేరును వ్యవసాయ సిబ్బంది చదివి వినిపించారు. పంటల కొనుగోలు, పంటల బీమా, పంట నష్టం, ఉద్యాన శాఖ స్కీమ్‌లు ఈ క్రాప్‌లో నమోదు అయితేనే అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ తోటకూర రవిబాబు, మాజీ సర్పంచ్ రామిళ్ళ బాబూరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు దివ్య, నరుకుల్లపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ నూనె అప్పిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేయు ప్రాంతాలు

ప్రజాశక్తి - భవానీపురం : కబేళా విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా ఈ నెల 29వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు కార్యనిర్వహక ఇంజినీర్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇండస్ట్రియల్ ఏరియా, కబేళా సెంటర్, ఊర్మిళా నగర్, జోజినగర్, పోలీస్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, సితార సెంటర్, లేబర్ కాలనీ, మిథిలా నగర్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు, చెరువు సెంటర్, మర్రిచెట్టు సెంటర్, పెద్ద సాయిబాబా గుడి ఏరియా, రైతు బజార్ రోడ్డు, లలితా నగర్, మానవ మందిర్ రోడ్డు, టీవీ కష్ణారావు వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం

తైక్వాండో పోటీల్లో కెబిఎన్ ప్రతిభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల తైక్వాండో పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలతో పలు బహు మతులను సాధిం చారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారా యణ రావు శనివారం కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలిపారు. ఇటీవల ఆంధ్రలయోలా కళాశాల ప్రాంగణంలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థి మధు స్వర్ణం, కల్యాణ్‌కిరణ్ రజిత పతకాలను సాధించారని పేర్కొన్నారు. అదే విధంగా మధు త్వరలో రాజస్థాన్‌లో జరిగే అఖిల భారత స్థాయి తైక్వాండో పోటీల్లో విశ్వవిద్యాలయం పక్షాన హాజరయ్యేందుకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపి విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ డి.హేమచంద్రరావును కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పిఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అంబటిపై దాడికి ఖండన

ప్రజాశక్తి - భవానీపురం : మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిని ఖండిస్తూ విద్యాధరపురం చెరువు సెంటర్‌లోని వంగవీటి రంగా విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబటి రాంబాబుపై జరిగిన దాడిని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు సామాజిక వర్గం వారికి ఈ రాష్ట్రంలో దమ్ము లేక పక్క రాష్ట్రంలో తన సొంత పనిపై రాంబాబు వెళ్తే దాడి చేయడం హేయమన్నారు. కావాలనే దాడికి ప్రయత్నం చేశారన్నారు. అంబటి రాంబాబుపై జరిగిన దాడిని పవన్ కల్యాణ్ ఎందుకు ఖండించడం లేదో కాపు జాతికి సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి, కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, దుర్గారావు, యలకల చలపతిరావు, చైతన్య రెడ్డి, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, ఇర్ఫాన్, కోటి రెడ్డి, ఆళ్ల చెల్లరావు, ఆకుల శ్రీనివాసరావు, యర్రంశెట్టి అంజి బాబు, వడ్లని మాధవరావు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.


ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న దృశ్యం


చెక్కులు అందజేస్తున్న సామినేని

డయాలసిస్ సెంటర్‌కు బెడ్స్ అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రభుత్వ హాస్పిటల్‌లో గల డయాలసిస్ సెంటర్‌కు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను కృషితో రాంకో సిమెంట్స్ యాజమాన్యం త్రీ ఫోల్డ్ బెడ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వ హాస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, డాక్టర్ అజయ్ రెడ్డిలకు రూ.70వేల విలువచేసే బెడ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషితో ప్రభుత్వ హాస్పటల్‌ను 3 కోట్ల రూపాయలతో ఆధునీకరించామని, 30 పడకల నుండి 50 పడకలకు పెంచడం, 30 లక్షల రూపాయలతో ప్రభుత్వ హాస్పటల్ ఆవరణలో అంతర్గత సీసీ రోడ్లు, ఇన్ - అవుట్ గేట్లు ఏర్పాటు తదితర అభివద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ్, జనరల్ మేనేజర్ (మెడికల్, ఓ హెచ్ ఎస్) రాజ కేశవ్ ప్రసాద్, జిఎం ఫరూక్ మహమ్మద్, డీజీఎం సీతారామరాజు పాల్గొన్నారు.


ఆస్పత్రికి బెడ్స్ అందజేస్తున్న దృశ్యం

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నియోజకవర్గంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అందజేశారు. పట్టణం, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగహంలో జగ్గయ్యపేట మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పెదవల్లి రాంబాబు రూ.1.20 లక్షలు, వత్సవాయి మండలంలోని తాళ్ళూరు గ్రామానికి చెందిన సిద్ధినేని హనుమంతరావుకు రూ.1.20 లక్షలు, పెనుగంచిప్రోలు మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన మాదినేని శ్రీనివాసరావు రూ.65 వేలు, ముచ్చింతల గ్రామానికి చెందిన మడుపల్లి చంద్రావతి రూ.26 వేల చెక్కులను ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నిరసన

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా నందిగామ మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా నందిగామ మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. మున్సిపల్ కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సలికేటి నరేష్, గరికపాటి ప్రసాదు, రుతుమ్మ చంద్ర, నాగరాజు, రాములు, భూషి, నతానేలు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

మణిపాల్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో

గ్రామీణ ప్రాంతాల్లో కేన్సర్ స్క్రీనింగ్ సేవలు



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : మణిపాల్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను అందిస్తున్నట్లు హాస్పటల్ హెడ్ డాక్టర్ కంటిపూడి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ పరిసర ప్రాంతంలో క్యాన్సర్ సంబంధిత వ్యాధులు గుర్తించడానికి ఆంకాలజీ బస్సు సర్వీస్‌క్యాంపులను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 300 గ్రామాల్లో 8వేల కంటే ఎక్కువ స్క్రీనింగ్‌లను నిర్వహించినట్లు తెలిపారు. రోగ నిర్ధారణతో పాటు ముందస్తుగా గుర్తించడం ద్వారా సరైన చికిత్స లేదా నివారణను సాధించడంలో సహాయపడుతుందనే వాస్తవాన్ని హైలెట్ చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ పూర్తిస్థాయి విభాగాల్లో పేరున్న వైద్యులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, న్యూరో సర్జరీ, రేడియోలజీ, పెట్ సిటి స్కాన్, హిస్టోపాథాలజీ, ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ, యూరాలజీ, ఫ్లోసైటోమెట్రీ, బ్లడ్ బ్యాంక్, ట్రాన్స్ ఫ్యూజన్ సేవలను అన్ని ఒకే చోట అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత సాధారణమైన క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ అని, ముందస్తుగా గుర్తించకపోతే చికిత్స కష్టం అన్నారు జీవనశైలి మార్పులపై మహిళల్లో అవగాహన కల్పించడం వల్ల ఈ ట్రెండ్‌ను పూర్తిగా తిప్పికొట్టవచ్చని తెలిపారు. క్యాన్సర్ దాని చికిత్స అవగాహన కల్పించేందుకు ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఆంకాలజీ బస్సు సర్వీస్ అందిస్తున్నామన్నారు. సాధారణ క్లినికల్, బ్రెస్ట్ ఎగ్జామినేషన్, 3డి డిజిటల్ మమోగ్రఫీ, టోమోసింథసిస్‌తో ప్రారంభ రోగ నిర్ధారణ అందిస్తున్నట్లు తెలిపారు.

మతోన్మాద బిజెపిని ఓడించాలి

• 'ప్రజా రక్షణ భేరి' గోడపత్రికల ఆవిష్కరణలో వక్తలు

ప్రజాశక్తి - గుడివాడ : నవంబర్ 15వి తేదీన విజయవాడలో జరిగే ప్రజా రక్షణ బేరి భారీ బహిరంగ ప్రదర్శన జయప్రదం చేయాలని గుడివాడ సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి కోరారు. గుడివాడ సుందరయ్య భవన్ లో ప్రజా రక్షణ బేరి భారీ బహిరంగ ప్రదర్శన పోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీని ఓడించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాడాలని, వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యత వర్ధిల్లాలని, అలాగే సిపిఎం ని బలపరచాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడలో జరిగే ప్రజా రక్షణ బేరి భారీ బహిరంగ ప్రదర్శనకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. ఈ భారీ బహిరంగ ప్రదర్శనకు లక్షలాది మంది కార్మికులు కర్షకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి రజిని, ఎస్ సమరం, వై యేసయ్య, ఎల్ సురేంద్ర, కోరుమిల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు :** నవంబర్ 15 చలో విజయవాడ ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం కంకిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానికబస్టాండ్ సెంటర్లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని, దాని మధతుదారులను ఓడించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాడాలన్నారు. పేదలకు కరెంటు 300 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, 400 రూపాయలకే గ్యాస్, 60 రూపాయలకే పెట్రోల్, డీజిల్ ఇవ్వాలని, తలకు 10 కేజీల ఉచిత బియ్యం, పప్పు,నూనె, సరఫరా చేయాలని, అసలు పట్టాదారులకే అసైన్ భూములపై హక్కులు కల్పించాలని కోరారు. అలాగే కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, అసంఘటితరంగకార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు, రుణం, మంజూరు చేయాలని, తదితర డిమాండ్లపై నవంబర్ 15న బిఆర్టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుంచి ప్రదర్శనతో మాకినేని బసవ పున్నయ్య స్టేడియం సింగ్ నగర్‌లో జరిగే నందు బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్, మండల కమిటీ సభ్యులు వి.జాన్మోజెష్,ఎం. చంటిబాబు, పార్టీ నాయకులు సిహెచ్ రెడ్డియ్య, నాంచారయ్య, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** కేంద్ర రాష్ట్ర ప్రజాభిత్రిగా విధానాల వ్యతిరేకంగా నవంబర్ 15న విజయవాడలో జరిగే సిపిఎం ప్రజా రక్షణ పేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్సిఎస్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టణంలోని డివిఆర్ నగర్ లో గల సుందరయ్య భవన్ నందు శనివారం సిపిఎం ప్రజా రక్షణ పేరి బహిరంగ సభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యాసర వస్తువులు ధరలు ఆకాశానికి అంటుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటైన బిఎస్ఎన్ఎల్, రైల్వే, విమాన, ఎల్ఐసి, తదితర సంస్థలు కార్పొరేట్ చేయడంలో బిజెపి ప్రముఖ పాత్ర పోస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి నాయకులు దాసరి నాగేశ్వరరావు, రావెల శేషు, రాంప్రసాద్ తదితరుల్లు పాల్గొన్నారు.


గుడివాడలో...


కంకిపాడులో...


జగ్గయ్యపేటలో...

సహకార సంఘాల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-చల్లపల్లి : రైతులకు వ్యవసాయ పరపతి సహకార సంఘాలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు కొనియాడారు. చల్లపల్లి మండల పరిధిలోని వక్కలగడ్డ ప్రాథమిక సహకార పరపతి సంఘం జాతీయస్థాయిలో గుర్తింపు పొంది,కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రశంసలు అందుకున్న సందర్భంగా సొసైటీ అధ్యక్షులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ,ఇతర పాలకవర్గ సభ్యులను సురేష్ బాబు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయానికి సహకరిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులను నిల్వచేసుకోవటానికి చేయూతనిస్తూ సొసైటీ అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. వక్కలగడ్డ సొసైటీ పనితీరు రాష్ట్రంలో ఇతర వ్యవసాయ సొసైటీలకు స్ఫూర్తినిచ్చేదిగా ఉందన్నారు. ఈ సందర్భంగా సొసైటీ పాలకవర్గాన్ని సురేష్ బాబు అభినందించారు. ఉపాధ్యాయ సంఘం నేత చింతల శ్రీనివాస్, సొసైటీ కార్యదర్శి పి.వెంకటేష్ బాబు పాల్గొన్నారు.



ముళ్లపూడి అభివృద్ధే ధ్యేయం : సర్పంచ్



ప్రజాశక్తి-పమిడిముక్కల : ముళ్ళపూడి గ్రామాభివద్ధి కట్టుబడి ఉన్నట్లు గ్రామ సర్పంచ్ పక్కల అంజిబాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో గ్రామాభివృద్ధికి పాటు పడుతుందని ఆయన అన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గడపగడపకు కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారిస్తున్నారన్నారు. గ్రామాభివృద్ధికి సచివాలయ సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు.

పాడిరైతుల ఆర్థికాభివృద్ధికి కృషి : చలసాని

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : పాడి రైతులు ఆర్థికాభివద్ధికి కృష్ణామిల్క్ యూనియన్ కృషి చేస్తోందని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు.హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని మల్లవల్లి లో శనివారం నిర్వహించిన 'పాడిరైతు సంక్షేమమే మన మతం-అలుపెరుగని సేవ మన అభిమతం' అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాలసేకరణ, వెన్నశాతం తదితర విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సొసైటీ సభ్యులు, పాడిరైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సర్భందంగా చలసాని మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక పాలసేకరణ ధర చెల్లించడంతో పాటు మేలుజాతి పశువుల కొనుగోలుకు సహకార మందిస్తూ దాణా, పచ్చగడ్డి విత్తనాలు, మందులు సబ్సిడీపై అందిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేలుజాతి పశువుల కొనుగోలు, ఉత్పత్తికి అవసరమైన సెమన్ను అందిస్తూ పాడిరైతుల అభివద్ధికి కష్ణ మిల్క్ యూనియన్ సహకారమందిస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కిరణ్,సంఘ అధ్యక్షులు చింతా చెంచయ్య, సంఘ పాలక వర్గ సభ్యులు,సూపర్ సూపర్వైజర్లు పాడి రైతుల పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న చైర్మన్ చలసాని ఆంజనేయులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : చదువుతో పాటు ఆటల్లో కూడా ఆసక్తితో పాల్గొని కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎంఈఓ బి.సురేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. వీరవల్లి హై స్కూలుకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా వినూత్న ఆలోచనలతో మరింత ఉన్నస్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ ఎంపికైన విద్యార్థులను శనివారం ఆయన అభినందించారు. గుడివాడలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పోటీల్లో వీరవల్లి హైస్కూల్ విద్యార్థులు14సంవత్సరాల విభాగంలో- వి.నాగ ప్రణతి. 17సంవత్సరాల విభాగంలో బి.జయశ్రీ కోకో పోటీలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ వి.లక్ష్మణరావు వివరించారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులను, తర్ఫీదునిచ్చిన పీడీ లక్ష్మణరావును ఇంచార్జ్ హెచ్‌ఎం రాము, గ్రామ ప్రముఖులు అభినందించారు.

వర్షాభావ పరిస్థితుల వల్లే సాగునీటి సమస్య : ఎంఎల్‌ఎ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : వర్షాభావ పరిస్థితుల వల్లే దివిసీమలో సాగునీటి సమస్య ఏర్పడిందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శనివారం అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తుంగల సుమతి దేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ దివి ప్రాంతంలో భూములు సాగుకు 60 శాతం కాలువల మీద పంటలు పండుతున్నాయని అయితే ఈ ఏడాది వర్షాలు పడక పోవడం వలన రిజర్వాయర్లలో నీటి నిల్వలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి అన్నారు .దీనిని పరిగణలోకి తీసుకోకుండా ప్రతిపక్షాల వారు అల్లరి చేస్తున్నారని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు ఏ ప్రభుత్వం అయినా సాధ్యమైనంత మేర రైతులకు సాగునీరు అందించేందుకు కషి చేస్తుందని, అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా పంటలు ఎండకుండా వంతుల వారీగా నీరు విడుదల చేయడంతో పాటు దానిని ఒకరోజు అదనంగా కూడా పెంచినట్లు చెప్పారు. పంటలు కాపాడడానికి ప్రభుత్వం తీవ్రంగా కషి చేస్తుంటే ప్రతిపక్ష టీడీపీ జనసేన పార్టీ వాళ్లు మాత్రం తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, రైతులను రెచ్చగొట్టి వాస్తవాలను చెప్పకుండా వారిని పక్కదో పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికే పులిచింతల నుంచి 1100 క్యూసెక్కులు పట్టిసీమ ద్వారా మరో ఏడు వేల క్యూసెక్కులు నీటిని కష్ణా నదికి తరలించి కేఈబీ కెనాల్ ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాగాయలంక, కోడూరు మండలాల చివరి భూములకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా జనసేన ఎంపీటీసీలు బొప్పన భాను, కటికల వసంత్ ఇరిగేషన్ శాఖ అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మరియాదేవి, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఎస్సై జి రమేష్ పాల్గొన్నారు.

కొండాలమ్మ దేవస్థానంలో చండీహోమం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామాలలో వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో శనివారం ఉదయం చండీ హెూమం నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. చంద్రగ్రహణం సంభవించు కారణంగా మధ్యాహ్నం 1 గంట నుండి ఆలయాన్ని మూసివేశారు. 29వ తేదీ ఉదయం 8 గంటల నుండి అమ్మవారి దర్శనం యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి మరియు సభ్యులు కొమ్మన బోయిన రవిశంకర్ దంపతులు, బాడిగ లీలా సౌజన్య దంపతులు, సిబ్బంది పాల్గొన్నారు.



నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-మొవ్వ: ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కృష్ణాజిల్లా మొవ్వ యూనిట్, వారి ఆధ్వర్యంలో విజయవాడ మ్యాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో మొవ్వ ఎస్‌టిఓ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు మ్యాక్సివిజన్ కంటి ఆసుపత్రి ప్రతినిధులు భీమా, కె. నారాయణరావులు తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వారికి విజయవాడలోని మ్యాక్సివిజన్ కంటి ఆసుపత్రిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆపరేషన్‌లు చేయనున్నట్లు వివరించారు.

బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక పాల కేంద్రంలో 2022-2023 సంవత్సరానికి గాను 200 మంది పాల ఉత్పత్తిదారులకు సంఘ అధ్యక్షురాలు బెల్లంకొండ.లక్ష్మీ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు .. మండల పరిధిలోని మేకావారిపాలెం పాల కేంద్రంలో 2022-2023 సంవత్సరానికిగాను సంఘ అధ్యక్షులు మేకా. వెంకట నరసింహారావు అధ్యక్షతన 71 మందికి రూ.113638 లను బోనస్ గా పంపిణీ చేశారు. ఎక్కువగా పాలు పోసిన మొదటి ముగ్గురు రైతులకు బహుమతులు అందజేశారు. జిల్లా పాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకటరమణ, జిల్లా ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోళ్ల పూర్ణమల్లి ఖార్జునరావు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేయాలన్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి నగరంలో ప్రయాణించాలని నిర్ణయం తీసుకున్న జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు పర్యావరణ ఆవశ్యకత గురించి ప్రజలకు సందేశాన్ని అందిచి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణకు సుస్థిర భవిష్యత్ కు విద్యుత్ వాహనాల వినియోగం అవసరమని దఢంగా నమ్మిన జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు శనివారం అవేరా సంస్థ ద్వారా విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేయడం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే నగరంలో కార్లలో ప్రయాణించడం సమయం వధా కావడమే కాక తీవ్రమైన వాతావరణ కాలుష్యానికి ప్రజలు గురిఅవుతున్నారన్నారు. విద్యుత్ వాహనాలతో రాకపోకలు కొనసాగించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించి సమయాన్ని ఖర్చును ఆధ చేసుకోగలుగుతామన్నారు. జిల్లా కలెక్టర్‌గా తాను వాహనంలో ప్రయాణించేటప్పుడు ఎదురవుతున్న ట్రాఫిక్ రద్దీ వాతావరణ కాలుష్యాన్ని కనులార చూసి కనీసం సాయంత్రపు సమయాలలో నైనా సొంత పనుల నిమిత్తం ద్విచక్ర విద్యుత్ వాహనాన్ని వినియోగించాలని ఆలోచన చేసి అవేరా సంస్థ ద్వారా 1,41,992 రూపాయలతో విన్స్ సెరో ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి తన ఆలోచనను ఆచరణలో పెట్టడం ద్వారా కొంత మేరకు ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా విద్యుత్ వాహనాల వినియోగంపై మక్కువ చూపేల దోహదపడాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. మామూలు ద్విచక్ర వాహనాలకు 100 రూపాయల ఖర్చు చేసి ఒక లీటర్ పెట్రోల్తో కేవలం 40 కిలో మీటర్లు మాత్రమే ప్రయాణించగలుగుతారని, 25 రూపాయల ఖర్చుతో విద్యుత్ వాహనాలను రీచార్జ్ చేసుకుని 100 కిలో మీటర్లు ప్రయాణించే అవకాశం ఉంటుందన్నారు. ఇంధన ఖర్చులు భారంగా మారిన నేటి కాలంలో దిగువ మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడేలా ఛార్జింగ్ సదుపాయాలతో రూపొందించిన విద్యుత్ ద్విచక్ర వాహనాలు వినియోగించవలసిన అవసరం ఉందన్నారు.



విద్యుత్ వాడకాల వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణ జరగడమే కాకుండా, రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, తద్వారా విదేశీ మారకద్రవ్యం కూడా ఎంతో ఆదా అవుతుందని చెప్పారు. విద్యుత్ వాహనాల వినియోగం వలన ప్రజలకు అనేక రకమైన ప్రయోజనాలు లభిస్తాయన్నారు. విద్యుత్ వాహనాల వినియోగం పర్యావరణ పరిరక్షణలో అవేరా సంస్థ అందిస్తున్న సహకారం కషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసిన జిల్లా కలెక్టర్ కు అవేరా సంస్థ ఫౌండర్ అండ్ సీఈవో డా. వెంకటరమణ కొనుగోలు పత్రాలను వాహనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఫ్యాక్టరీ మేనేజర్ ఎ. సత్య, ఏపీ మార్కెటింగ్ ఇంచార్జ్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ ఖర్చు సగం చెల్లింపునకు చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ: దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అయిన ఖర్చులో సగం వాటా డబ్బును నగరపాలక సంస్థకు చెల్లించడానికి దుర్గగుడి అధికారులు చర్యలు తీసుకున్నట్లు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి.రత్నావళి తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ దసరా ఉత్సవాల సందర్భంగా పారిశుధ్య నిర్వహణ, మొబైల్ టాయ్‌లెట్స్, తాగునీరు ఏర్పాటుకయ్యే వ్యయంలో దేవస్థానం సగం వాటా, అలాగే నగరపాలక సంస్థ సగం వాటా సొమ్మును భరించాలని గత నెల 25న జరిగిన ఉత్సవ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు నిర్ణయించారని తెలిపారు. 12 రోజుల పాటు వెయ్యి మంది రోజువారీ కార్మికులతో పని చేయించడం, మొబైల్ టాయ్‌లెట్స్, మంచినీటి ఏర్పాటు వంటి వాటికి మొత్తం రూ.81.82 లక్షలు ఖర్చు అయిందన్నారు. దీనిలో సగం రూ.40.91 లక్షలు చెల్లించడానికి దేవస్థానం వారు చర్యలు తీసుకున్నారని సిఎంఒహెచ్ తెలిపారు. గతేడాది కూడా ఇదే రీతిలో జరిగిందని పేర్కొన్నారు.

నేడు రాఘవాచారి వర్ధంతి సభ

విజయవాడ: విశాలాంధ్ర పూర్వ సంపాదకులు సి.రాఘవాచారి నాల్గో వర్ధంతి సభ ఆదివారం ఉదయం పది గంటలకు విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగుతుందని రాఘవాచారి ట్రస్టు మేనేజిగ్ ట్రస్టీ కె.జ్యోత్స్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ జర్నలిస్టు, రచయిత, షార్ట్ ఫిలిమ్స్ నిర్మాత పరాంజయ గుహ తాకుర్త 'ఆశ్రిత పెట్టుబడి దారీ విధానం' అనే అంశంపై స్మారకోపన్యాసం చేస్తారని పేర్కొన్నారు. సభకు విశాలాంధ్ర సంపాదకులు ఆర్.వి.రామారావు అధ్యక్షత వహిస్తారని, ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.

ఎయిర్‌పోర్టు కారిడార్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ, గన్నవరం: ఎయిర్‌పోర్టు కారిడార్ మిగిలిన పనులను పూర్తి చేయడంతో పాటు రహదారి వెంట గ్రీనరీ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం గన్నవరం ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేస్తామన్నారు. కారిడార్ పొడవునా ఫుట్‌పాత్ నిర్మాణంతో పాటు గ్రీనరీ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. సిల్ట్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక దష్టి సారించాలనానరు. 4.1 కిలోమీటర్ల పొడువైన ఫుట్ పాత్ నిర్మాణంలో దాదాపు 85 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు.





కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక ఐదవ డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శనివారం శంకుస్థాపన చేశారు. సున్నపుబట్టీల ఏరియాలో రూ. 48 లక్షల అంచనా విలువ కల్గిన విఎంసి జనరల్ ఫండ్ నిధులతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పలువురు కార్పొరేటర్లు, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌తో కలిసి మేయర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం ఐదవ డివిజన్‌లో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ కొండ ప్రాంతంలోని ప్రజలకు, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, కార్పొరేటర్ అంబేద్కర్ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ప్రత్యామ్నాయం వైపు మొగ్గు

విస్తీర్ణం కాస్త తక్కువగానే ఉంది. జిల్లా వ్యాప్తంగా 885 హెక్టార్లలో కందులు సాధారణ సాగుకు అవకాశం ఉండగా గతేడాదితో పోల్చితే ఈ దఫా దీని సాగు పెరిగింది. పోయిన సంవత్సరంలో 270 హెక్టార్లలో సాగైన కంది పంట ఈ ఏడాది 367 హెక్టార్లకు పెరిగింది. మినుములు పంట వైపు అధిక శాతం రైతన్నలు మొగ్గు చూపారు. 1296 హెక్టార్లలో దీని సాధారణ సాగుకు అవకాశం ఉంది. అయితే ఈ విస్తీర్ణానికి మించి ఈ పంటను సాగు దిశగా అడుగులు వేయడం గమనార్హం. పోయిన ఏడాది కూడా ఈ పంటను అధికంగానే సాగు చేపట్టారు. పోయిన సంవత్సరం 1693 హెక్టార్లలో సాగు చేసిన రైతులు ఈ ఏడాది ఖరీఫ్‌లో 2507 హెక్టార్లలోను సాగుకు మొగ్గు చూపారు. అంటే సుమారు 193 శాతం వరకు ఈ పంట సాగు పెరిగింది. వేరుశనగ సాధారణ సాగుకు 37 హెక్టార్లలో అవకాశం ఉంటే ఈ ఏడాది 45హెక్టార్లలో సాగు చేపట్టడం గమనార్హం. ఓవరాల్‌గా ఎన్టీఆర్ జిల్లాలో ఆహార ధాన్యాల పంటల కంటే పప్పు దినుసులు, వేరుశనగ సాగు పెరిగిందని అధికారులు చెబుతున్నారు. మరో వైపు సాగు నీటి సమస్య కారణంగా గతేడాది కంటే కూడా ఈ సంవత్సరం వరి సాగు విస్తీర్ణం తగ్గింది. పోయిన ఏడాది 46080 హెక్టార్లలో సాగు చేయగా ఈ సంవత్సరం 40218 హెక్టార్లకు పరిమితమైంది. అంటే సుమారు ఐదు వేల హెక్టార్లకు పైగా వరి సాగు తగ్గింది.

ఆరుగురి జీవితాల్లో వెలుగు

తరువాత మెరుగైన చికిత్స కోసం ఆయుష్ ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు గుర్తించినట్లు తెలిపారు. అవయవదానానికి యువకుడి కుటుంబసభ్యులు ముందుకు రావడంతో గుండెను తిరుపతిలోని పద్మావతి ఆసుపత్రికి, లివర్, ఒక కిడ్నీని గుంటూరులోని మణిపాల్ హాస్పటల్‌కు, ఒక కిడ్నీని విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రికి పంపించాలని నిర్ణయించారన్నారు. కళ్లను విజయవాడలోని ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గుండెను తిరుపతిలోని పద్మావతి ఆసుపత్రికి తరలించేందుకు పోలీసులు గన్నవరం ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌ఛానల్ ఏర్పాటు చేశారన్నారు. ఆయుష్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస సాయి, మేనేజ్‌మెంట్ కమిటీ వైస్ ఛైర్మన్ డాక్టర్ పర్వతనేని శ్రీనివాస చౌదరి, ఎనస్థీషియాలజిస్టు డాక్టర్ పావని, క్రిటికల్ కేర్ స్పెషలిస్టు డాక్టర్ శ్రీకాంత్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కెఎల్‌వి ప్రసాద్, హాస్పటల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేడా జయలక్ష్మి పర్యవేక్షణలో అవయవదానం జరిగిందన్నారు.

సాహిత్యంలో ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపు

న్యాయమూర్తి జస్టిస్ దుర్గా ప్రసాదరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో: సాహిత్యంలో ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, మంచి పుస్తక పఠనం ద్వారా మన చరిత్ర, సంస్కృతి గురించి అందరూ తెలుసుకోవచ్చని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు దుర్గా ప్రసాదరావు అన్నారు. తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన వ్యక్తులు ఎందరో ఉన్నారని, ఆ ఖ్యాతిని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర – సంస్కృతి –వైభవం పేరుతో శనివారం విజయవాడలో ప్రథమ సదస్సు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సదస్సును సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్ ఆధ్వర్యంలో బందరు రోడ్డులోని లెమన్ ట్రీ హోటల్‌లో నిర్వహించగా, రాజమండ్రికి చెందిన వైద్యులు కర్రి రామారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. ఆయా పుస్తకాల్లోని నీతి గురించి తెలుసుకుంటే నేడు సమాజంలో అనేక జాఢ్యాలు చూసే పరిస్థితి ఉండేది కాదన్నారు. ప్రముఖ సినీ రచయిత తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. తెలుగు చరిత్ర గొప్పతనం భవిష్యత్తు తరాలు తెలుసుకోవాలన్నారు. పెద్దల ఆచార వ్యవహారాలను అందరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ మాజీ ఛైర్మన్ జి సతీష్‌రెడ్డి, రచయిత్రి, వారసత్వ సంపద పరిరక్షణ ఉద్యమ కార్యకర్త ఈమని రాణి శర్మ, ప్రొఫెసరు జివిఆర్ ప్రసాదరాజు, ఫణితి ప్రకాష్‌బాబు తదితరులు ప్రసంగించారు.



అభివృద్ధిని అడ్డుకోవడం తగదు : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : బందరులో పేర్ని నాని ఒక నియంతగా వ్యవహరిస్తూ అభివృద్ధి నిరోధకుడిగా మారిపోయాడని సొంత పార్టీ ఎంపీ, వారి అనుయాయులు చెబుతున్నారని టిడిపి కార్పొరేటర్లు ఆరోపించారు. శనివారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో టిడిపి కార్పొరేటర్లు రాళ్ల కొట్టు రాము, దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్‌లు మాట్లాడుతూ మచిలీపట్నంలో ఇల్లు కొనాలన్నా, అమ్మలాన్నా, నిర్మాణం చేయాలన్నా పేర్ని టాక్స్ కట్టాల్సిందేనని సొంత పార్టీ వారే ఆరోపిస్తున్నారు అని తెలిపారు. పేర్నినాని బయట చెప్పేది ఒక్కటి లోపల చేసేది ఒక్కటి అని గత రెండు సంవత్సరాలుగా మేము చెబుతునే ఉన్నాం అన్నారు. చిన్న వర్షానికే బందరు మునిపోవడానికి కారణం పేర్నినాని కక్ష పూరిత నిర్ణయాలే కారణం కదా? అని అన్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో నాయకుల బృందం శనివారం ఉంగుటూరు మండలంలో ఉంగుటూరు ఎలుకపాడు, కోయగు రపాడు, నాగవరపాడు, వెన్నోతల, లంకపల్లి గ్రామాలలో పంట పొలాలను పరిశీలన చేసింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగుకు నీరు అందించకపోవడంతో వరిపొట్టకు వచ్చిన దశలో నీరు అందకపోవడంతో దిగుబడి బాగా తగ్గిపోతుందని రైతులు కౌలు రైతులు బాగా నష్టపోతారని చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల పక్షపాతిని రైతే దేశానికి ఆహార ఉత్పత్తులు చేయడంలో కీలకపాత్ర పోసిస్తున్నారని ఎంతో గొప్పగా చెబుతున్న ప్రభుత్వం వర్షపు నీరును నిల్వ చేయుటకు ఒక ప్రాజెక్టు కూడా



నిర్మించకపోవడంతో కష్ణా నదికి వచ్చినటువంటి నీటిని సముద్రంలోకి వదిలేయడంతో ఈ దుస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి రైతులకు ఏలూరు కాలువ ద్వారా అన్ని చానలకు నీరుని వెంటనే రిలీజ్ చేసి ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులందరిని ఐక్యత చేసి ఆందోళన చేపడతామని చెప్పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం నాయకులు పూడి సూర్యనారాయణ, గొర్లి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మనోజ్ సిహెచ్ మధు పాల్గొన్నారు.



జెండా ఊపి రైలు ప్రారంభిస్తున్న అధికారులు

ప్రతి పౌరుడు దేశం కోసం పునరంకితమవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : నా భూమి నా దేశం (మేరీ మాటి మేర దేశ్) ద్వారా దేశం కోసం అసువులుబాసిన అమర వీరులు వీర జవానులు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దేశాభివద్ధికి పునరంకితం కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. మేరీ మాటి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా న్యూ ఢిల్లీలో నిర్వహించనున్న కలశ యాత్రలో పాల్గొనేందుకు తరలి వెళ్తున్న వాలంటీర్ల ప్రత్యేక రైలును శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర.ఎ. పాటిల్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు విజయవాడ రైల్వే స్టేషన్ లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ దేశం కోసం పాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకోవడంతో పాటు స్వాతంత్ర్య సమర యోధులు వీరజవాన్లను సన్మానించుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుని పై ఉందన్నారు. సౌత్ సెంట్రల్ డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, సీనియర్ డిసియం కె. శ్రీధర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు, పంట రుణాల జారీ, ఈ క్రాప్ బుకింగ్, చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపన, ప్రాధాన్యత భవనాల నిర్మాణ ప్రగతి, స్వామిత్వ, జలజీవన్ మిషన్ ,గహ నిర్మాణం- జగనన్న కాలనీలలో ఆర్చిల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా ప్రగతి వివరిస్తూ జిల్లాలో ఇప్పటివరకు 57,889 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. అర్హులైన కౌలు రైతులకు ఈ ఏడాది 237 కోట్ల రూపాయలు పంట రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ క్రాప్ బుకింగ్ ప్రగతికి సంబంధించి ఈకేవైసీ నూరు శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ (గోడౌన్స్) నిర్మాణ ప్రగతికి సంబంధించి మొదటి దశలో 71 గోడౌన్స్ నిర్మాణ లక్ష్యంతో 61 గ్రౌండ్ చేయగా, 15 పూర్తి చేయగా మరో 10 నిర్మాణ పూర్తయ్య దశలో ఉన్నాయన్నారు.

బ్రిడ్జి మరమ్మతులకు నిధులు మంజూరు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : చందాపురం బ్రిడ్జి (కాజ్‌వే) మరమ్మత్తులకు రూ.18 లక్షలు మంజూరయ్యాయని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు తెలిపారు. కాజ్ వే మరమ్మత్తు పనుల నిమిత్తం ట్రాఫిక్ మళ్లింపు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఎంఎల్ఎ కోరారు. నందిగామ పట్టణ శివారు చందర్లపాడు రోడ్‌లో గల చందాపురం "లో లెవెల్ కాజ్ వే (బ్రిడ్జి)" ను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శనివారం పరిశీలించి, ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ చందాపురం కాజ్ వే మరమ్మత్తు పనులకు రూ.18 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. బ్రిడ్జి కొంత భాగం దెబ్బతినడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మరమ్మతులు చేయాల్సి ఉందని, ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లగానే.. నిధులు మంజూరు చేశారని చెప్పారు. త్వరితగతిన పనులు మొదలుపెట్టి పూర్తిచేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. అనంతరం కాజ్ వే మరమ్మత్తు పనుల నిమిత్తం ట్రాఫిక్ మళ్లింపు చేయాల్సి ఉందని ఆర్ అండ్ బి అధికారులు ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా.. పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి ట్రాఫిక్ మళ్లింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీప గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



పనుల పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : నవంబర్ 10 వ తేదీ ప్రజా రక్షణ భేరి చల్లపల్లి రాక సందర్భంగా అమర స్తూపం వద్ద శనివారం మరమ్మత్తు పనులను సిపిఎం బందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, బండారు కోటేశ్వరరావు,కలపాల దావీదు, గోళ్ళ సాంబశివరావు, బళ్లా వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు వెనిగళ్ళ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకీకి ఘన నివాళి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహెూన్నత వ్యక్తి,మహర్షి వాల్మీకి అని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు కీర్తించారు. శనివారం కష్ణాజిల్లా కలెక్టర్ ఛాంబర్ ఎదుట వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుణ్య భూమి, కర్మ భూమి మన భారత దేశమని రామాయణం మన పూజ్య గ్రంథమని అలాంటి గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు. ఆయన ఆది కవి వాల్మీకిని స్మరించుకుని,ఆ దివ్య పురుషునికి నీరాజనాలు పలికారు. వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని, వారి అడుగు జాడల్లో నడవాలన్నారు. వాల్మీకి మహర్షి రామాయణంలో దాదాపు ఇరభై నాలుగు వేల శ్లోకాలు రాశారని, తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడు అందుకే వారు వాల్మీకి మహర్షి అయ్యారని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవితం విశ్వ మానవాళికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ, సాధికార అధికారి ఏ. శ్రీనివాసరావు , బీసీ కార్పొరేషన్ ఏఈఓ కె. రాజేంద్ర బాబు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణ వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మిట్టగూడెంలో గల వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం అధ్యక్షులు భోగ్యం నాగులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సంఘం వైస్ ప్రెసిడెంట్ చిప్పగిరి సైదులు, ఎన్ టీ ఆర్ జిల్లా వాల్మీకి సేవాదళ్ యూత్ అధ్యక్షులు అంబికా రోహిత్, సంఘం సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : రామాయణాన్ని తన రచనల ద్వార ప్రజలకు తెలియజేసిన సృష్టి కర్త మహర్షి వాల్మీకిని సమ్మరించుకోవడం ప్రతి ఒక్కరి భాద్యత అని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రంగారావుతో కలసి మహర్శి వాల్మీకి చిత్రపటానికి పూలమాలే వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

రేపటి నుంచి హ్యాకథాన్ పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు , గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 30,31 తేదీలలో జాతీయ స్థాయిలో ప్రాజెక్ట్ ఎన్విజన్, టెక్ ఇన్నోవేట్ హ్యాకథాన్‌ను నిర్వహించనున్నారు. ఈ జాతీయ స్థాయి హ్యాకథాన్ పోటీలలో అక్టోబరు 30వ ప్రాజెక్ట్ మోడల్, డ్రోన్ అప్లికేషన్, రోబో- రేస్, విద్యుత్ మరియు కేషన్స్, రోబో- రేస్, విద్యుత్ మరియు శౌర్యశక్తి ఆధారిత డ్రైవరులేని అటానమస్ వాహనాలు జరగనున్నాయని, 30వ తేదీన, నిరవధికంగా 24 గంటల పాటు ఆర్టిఫిషించ ల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ ఏ.ఒటి అప్లికేషన్స్, ఫాతెడ్ సిటి/ స్మార్ట్ విలేజ్, సెక్యూరిటీ సర్వేలెన్స్ గ్రీన్ ఎనర్జి, అటానమస్ వెహికల్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ అను అంశాలపై హ్యాకనదాన్ పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్.ఆర్.జి.ఇ.సి. రజతోత్సవ వేడుకల కన్వీనర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. ఎస్.ఎన్ఆర్.వి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా అక్టోబరు 30వ తేదీన ముఖ్య అతిధిగా ఇంజినీరు బి. సాంబి రెడ్డి, డైరెక్టరు, ఎక్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రై.లి. మంగళగిరి, పాల్గొంటారని, అలాగే ఆఖరి రోజున జరిగే వ్యాలీడిక్టరీ ఫంక్షన్కు వడ్లమాని మధు, సీనియర్ టెక్నికల్ మేనేజరు, మిరాకిల్ సాఫ్ట్ వేర్ సిస్టమ్, హైదరాబాదు, ముఖ్యఅలుగా వ్యవహరిం చనున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైస్ ప్రిన్సిపాల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి. కోదండరామారావు, వైస్ ప్రిన్సిపాల్ లిడెమిక్ డాక్టర్ ఎం.ఆర్. సి.హెచ్ శాస్త్రి, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి. రవీంద్రబాబు, డైరెక్టర్ ఎ.ఎఫ్.ఎ డాక్టర్ బి. కరుణకుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ప్రారంభం

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్షకి నాంది పలికారని సర్పంచ్ ఆరేపల్లి సబిత అన్నారు. బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో పి. జోగేశ్వరరావు, ఎంపీపీ ఎర్రగొల్ల నగేష్ శిబిరంలో ఏర్పాట్లు వైద్య పరీక్షల నిర్వహణ, రోగులకు మందులు అందించడాన్ని పర్యవేక్షించారు. రాష్ట్ర నాటక రంగా డైరెక్టర్ నక్క గాంధీ జడ్పిటిసి గంగాభవాని వైస్ ఎంపీపీ చందు రమాదేవి, శ్రీనివాసరావు శిబిరం వద్దకు వచ్చే ప్రజలకు వైద్య సిబ్బంది అందించే సేవలను పరిశీలించారు. వైద్య శిబిరంలో 1100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ ఉచితంగా మందులు అందజేసినట్లు డాక్టర్ కిరణ్మయి తెలిపారు. వైస్ ఎంపీపీ చందు రమాదేవి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు నక్క గాంధీ కన్వీనర్ శేషగిరిరావు,వైస్ ప్రెసిడెంట్ గరికపాటి పుల్లయ్య,ఆళ్ల భాను, చందు శివ నాగు,తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమాన్ని ఎంపిపి గద్దె పుష్పరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరు పూర్తి అరోగ్యం ఉండేందుకు మన ఇంటి వద్దకే అరోగ్య సిబ్బంది వచ్చి పరిక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తహశీల్దార్ కె.ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగ మణి, జడ్‌పిటిసి సభ్యులు గోళ్ళ రామకష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - జగ్గయ్యపేట** : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని వేదాద్రి గ్రామంలోని ఎంపీపీ స్కూలులో శనివారం నిర్వహించారు. ఈ సురక్ష కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ గుడారి పేరయ్య, ఎక్స్ జెడ్పిటిసి చల్లా దుర్గా వైకుంఠరావు ప్రారంభించారు.

ఎముకలు, కీళ్ల వ్యాధులపై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చిన్న పిల్లల ఎముకలు, కీళ్ల వ్యాధుల్లో ఆధునిక శస్త్ర చికత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయని ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ బి.వి. గురునాథ్ శర్మ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హెూమ్ నందు శనివారం 'చిన్న పిల్లల్లో ఎముకలు, కీళ్ల వ్యాధులు' అనే అంశంపై శనివారం ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల్లో అయినా, పెద్ద వారిలో అయినా కీళ్లకు సంబంధించిన వ్యాధులు, బాధలు దాదాపుగా ఒకటేలా ఉంటాయన్నారు. కాని పిల్లల ఎముకలు, కీళ్లకు సంబంధించిన వ్యాధులకు , బాధలకి సర్జరీలు, చికిత్సలు వేరు వేరుగా ఉంటాయన్నారు. నేడు చిన్న పిల్లలకు సంబంధించిన ఆర్థోపెడిక్స్ చికిత్సా విధానాలు కొత్తగా వచ్చాయన్నారు. చిన్న పిల్లల్లో వచ్చేటటువంటి ఎముకలు, కీళ్లకు సంబంధించిన బాధలు మెటబాలిక్ డెవలప్‌మెంట్, కంజెనిటల్, ట్రౌమాటిక్, ఇన్‌ఫెక్షియస్, నియోప్లాస్టిక్, న్యూరో వాస్క్యులర్ తరగతులకు చెందినవై ఉంటాయన్నారు.

గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమెజాన్ నిర్వహిస్తున్న గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో భాగంగా ఫ్యాషన్ నుండి సరికొత్త ట్రెండ్స్ దుస్తులను అందిస్తున్నామని, 80 శాతం వరకు తగ్గింపు ఉంటుందని అమెజాన్ స్టోర్ ఇన్‌ఛార్జి కె.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పండుగల సందర్భంగా ఫ్యాషన్, సౌందర్య వస్తువులపై 80 శాతం రాయితీ ఉంటుందన్నారు. దుస్తులు, యాక్ససరీస్, షూస్, మేకప్ ఐటెమ్స్, చర్మ సంరక్షణ ఉత్పత్తులు ప్రముఖ బ్రాండ్లలో లభ్యమవుతాయని తెలిపారు.



ఎల్‌బిఆర్‌సిలో బాస్కెట్‌బాల్ ఆడుతున్న విద్యార్థులు

బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : జెఎన్టీయుకె సెంట్రల్ జోన్ బాస్కెట్ బాల్ ఇంటర్ కాలేజీ యేట్ 2023–24 టోర్నమెంట్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శని పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు జేఎన్టీయూకె పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన 18 టీమ్‌లు పాల్గొన్నారు. బాలుర, బాలిక విభాగంలో జరిగే ఈ టోర్నమెంట్‌లో బాలికల విభాగం నుండి 5 టీములు, బాలుర విభాగం నుండి 13 టీములు పోటీ పడనున్నాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జెఎన్‌టియు ఐసిటి సెక్రటరీ డాక్టర్ జి.పి.రాజు, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, ఆర్గనైజింగ్ డైరెక్టర్ ఎన్.వి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విజేతలకు ఆదివారం అతిథులు బహుమతులను అందజేయనున్నారు.

1 నుండి యోగా తరగతులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఎం.జి.రోడ్డు తనిష్క్ జ్యూయలరీ రెండో అంతస్తులో నవంబరు 1వ తేదీ నుండి ఇన్నర్ ఇంజనీరింగ్ యోగా తరగతులను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆంగ్ల భోధనలో ఇన్నర్ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్ ఉంటుందన్నారు. నవంబరు 1వ తేదీన ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు, మరలా సాయంత్రం 6 గంటల నుంఇ 7 గంటల వరకు పరిచయ కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం 7.30 గంటల నుండి 9 గంటల వరకు అలాగే రాత్రి 7.30 గంటల నుండి 9 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. 2వ తేదీ నుండి రెండవ బ్యాచ్‌లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు అదే రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. పాల్గొనే వారు ఏదేని బ్యాచ్‌లో చేరవచ్చని తెలిపారు. నవంబరు 5వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రోజంతా షెషన్ ఉంటుందన్నారు. వివరాలకు 9951 07 07 81 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

15న బహిరంగ సభ విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నవంబర్ 15 విజయ వాడలో జరుగుతున్న రాష్ట్ర ప్రజారక్షణ భేరీ బహి రంగ సభ జయ ప్రదం చేయాలని సిపిఎం విజయ వాడ పశ్చిమ నగర్ కమిటీ ఆధ్వర్యంలో 37 52 డివిజన్లో ఈరోజు ప్రచార పాద యాత్ర నిర్వహించడం జరిగింది. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి.సత్తిబాబు కార్పొరేటర్, నగర నాయకులు కే సూరిబాబు ఐవి నారాయణ ఎస్ సుబ్బారెడ్డి జి వెంకట్రావు సిహెచ్ దాసు ఎం సాంబశివరావు డి రమణ ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కొత్తపేట కొండ ప్రాంతం మల్లికార్జున పేట సోమ వారం చౌక్ దేశ్వరి మార్కెట్ తారాపేట పార్క్ రోడ్డు వంటి ప్రాంతాల్లో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ప్రచారంలో పాల్గొన్న సిపిఎం నాయకులు

ప్లైఓవర్ల ఆందోళనలతో ఇరకాటం

దశాబ్దాల తరబడి మొండిగోడలకే పరిమితమైన గుణదల ప్లైఓవర్‌ను నిర్మాణం చేపట్టాలని, సింగ్‌నగర్ రెండో ప్లైఓవర్‌ను నిర్మించడంతో పాటు పలు ప్రాంతాల్లో ఆర్‌యుబిలను నిర్మించాలని ప్లైఓవర్ సాధన కమిటీ, సిపిఎం, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో వివిధ రూపాల్లో పెద్దఎత్తున జరుగుతున్న పోరాటాల వలన సెంట్రల్ నియోజకవర్గంలోని అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి ఇరకాటంలో పడ్డాయి. రానున్నకాలం అంతా ఎన్నికల కాలం కావడంతో ప్రజల నుంచి వ్యక్తమవుతున్న నిరసనలు, ఉద్యమాలను ఏదో ఒక రూపంలో చల్లార్చడానికి ప్రధాన రాజకీయ పార్టీలు రంగంలోకి దిగుతున్నాయి. గుణదల ప్లైఓవర్ నిర్మాణానికి శిలాఫలకం వేసి 5,360 రోజులు దాటిందని, ఉద్దేశ్యపూర్వకంగానే ఈ బ్రిడ్జిని పూర్తి చేయకుండా అధికార వైసిపి, అంతకు ముందు ఉన్న టిడిపి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహించాయని, ఇప్పటికయినా తక్షణమే నిధులు మంజూరు చేయించి, ప్లైఓవర్ నిర్మాణ చేపట్టాలని ప్లైఓవర్ సాధన కమిటీతో పాటు సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు ఇటీవల కాలంలోనే పలుసార్లు ఆందోళనలు నిర్వహించాయి. ఈ క్రమంలోనే గత రెండు రోజుల క్రితం ప్లైఓవర్ సాధన కమిటీ, వీరికి మద్దతుగా నిలిచిన సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు నిర్వహించిన ధర్నా కాస్తా ఉధృత రూపం దాల్చుతుందనే ఆందోళనతో స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు పోలీసులను ప్రయోగించి, ధర్నాను భగ్నం చేయించి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావుతో పాటు 15 మందిని ఆయా పోలీస్టేషన్లకు తరలించిన పరిస్థితి. నిర్బంధాలు విధించినా ప్లైఓవర్ సాధించేంత వరకు తమ పోరాటం ఆగదని ప్లైఓవర్ సాధన కమిటీ సభ్యులు అధికార వైసిపి హెచ్చరిస్తున్న క్రమంలోనే... 1వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే గుణదల ప్లైఓవర్ నిర్మాణం అంశాన్ని ప్రస్థావించక తప్పలేదనే చర్చ ఈ ప్రాంత ప్రజల్లో చర్చ జరుగుతుంది. రూ.57 కోట్లు నిధులు మంజూరు చేయించి, ప్లైఓవర్ నిర్మాణపు పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే వెల్లడించక తప్పలేదు. అయితే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక గుణదల ప్రాంత ప్రజలు కానీ, సింగ్‌నగర్ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే స్టేట్‌మెంట్‌ను నమ్మే పరిస్థితిలో లేరని ఆ ప్రాంత ప్రజలు బహాటంగానే వ్యక్తం చేస్తూ మరిన్ని పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. గుణదల ప్లైఓవర్, సింగ్‌నగర్ రెండో ప్లైఓవర్, మధురానగర్, వాంబేకాలనీ, ఇతర ప్రాంతాల్లోని ఆర్‌యుబిల నిర్మాణాలు చేపట్టేంత వరకు తమ పోరాటాలు ఆపేది లేదని ఈ ప్రాంతాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. సిపిఎం, ప్లైఓవర్ సాధన కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పోరాటాలను ఉధృతం చేయడానికి వెనుకాడేది లేదని, రానున్న ఎన్నికల్లో మిగిలిన సమస్యలతోపాటు గుణదలప్లైఓవర్, సింగ్‌నగర్‌ప్లైఓవర్‌తో పాటు ఆర్‌యుబిల నిర్మాణాల అంశమే ప్రధాన అజెండా అంశాలయ్యే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంతాల ప్రజల నుంచి వ్యక్తం అవుతున్న ఆలోచనలు ప్రస్ఫుటం చేస్తున్నాయని చెప్పక తప్పదు. నిత్యం నరకయాతన పడుతూ విసిగివేశారిన ప్రజలు ప్రధాన రాజకీయ పక్షాలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారనే చర్చ జరుగుతోంది. నియోజకవర్గం పరిధిలో ప్రజలను చుట్టుముట్టిన అనేక సమస్యలతో పాటు సింగ్‌నగర్, గుణదల ప్రాంతాల ప్రజల రాకపోకలకు రహదారి సమస్య రానురాను మరింత జఠిలంగా మారింది. ఈ ప్రాంత ప్రజలు నిత్యం రాకపోకలకు నరక యాతన పడుతున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు జరుపుతున్నారు. ప్రమాద వశాత్తున కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా పోతున్న పరిస్థితి లేకపోలేదు. స్తంభించిపోతున్న ట్రాఫిక్, యాక్సిడెంట్లు, ప్రజలు ప్రమాదాల్లో చిక్కుకోవడం, వాహనాలు దెబ్బతినడం, సమయం వృధాకావడం లాంటి సమస్యలతో ప్రజలు నిత్యం అవస్థలు పడక తప్పడం లేదు. ప్రధాన రాజకీయ పార్టీలయిన వైసిపి, టిడిపిలకు వీటిని పరిష్కరించే చిత్తశుద్ధి లేదని దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న గుణదల ప్లైఓవర్, సింగ్‌నగర్ రెండవ ప్లైఓవర్, పలు ఆర్‌యుబిల దుస్థితే తేటతెల్లం చేస్తున్నాయి. ఇతర ప్రజాసమస్యలతో పాటు ఈ ప్లైఓవర్లు, ఆర్‌యుబిలు ప్రధాన పార్టీలకు ఓట్లు గొల్లగొట్టే సాధనాలుగా తయారయ్యాయి. పెండింగ్‌లో ఉన్న ప్లైఓవర్లతో పాటు ఆర్‌యుబిలను తప్పని సరిగా నిర్మాణం పూర్తి చేస్తామని ప్రతి ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, గెలిచిన అనంతరం వాటిని పూర్తిగా విస్మరించడం వైసిపి, టిడిపిలకు పరిపాటిగా మారిందని సింగ్‌నగర్, గుణదల ప్రాంత ప్రజల్లో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. ప్లైఓవర్లు, ఆర్‌యుబిల నిర్మాణాలకు ప్రస్తుతం ఎమ్మెల్యే మల్లాది విష్ణు కానీ, గత ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వారి వారి పదవికాలాల్లో ప్రభుత్వాలతో చర్చించి, నిధులు మంజూరు చేయించి, వాటిని పూర్తి చేయించిన పరిస్థితి లేకుండా పోయిందని ప్లైఓవర్ సాధన కమిటీ సభ్యులు, సింగ్‌నగర్, గుణదల ప్రాంత ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మాయోపాయాలతో ప్లైఓవర్ ఉద్యమాన్ని చల్లార్చాలని అధికార పార్టీ యోచిస్తుండగా, తాడోపేడో తేల్చుకుంటామని ప్లైఓవర్ సాధన కమిటీ స్పష్టం చేస్తుంది.



రాజు

నేటి యువతకు ఆదర్శం వాల్మీకి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : రాముడి జీవిత చరిత్రను రామాయణ మహాకావ్యంగా మలచిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి బందిపోటు నుండి బ్రహ్మ ఋషిగా మారి మంచి చెడులను వేరువేరు చేసి తనకు తాను విమోచించుకొని మానవ సామర్ధ్యానికి నిదర్శనంగా నిలిచారని నేటి తరం మహర్షి వాల్మీకి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ నగరంలోని కలెక్టర్ విడిది కార్యాలయంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి చరిత్రను ఒక సినిమాలో ప్రముఖ సినీ కవి వేటూరి వాల్మీకిపై రచించిన గేయం ఎప్పటికి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటుందన్నారు. 'కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు మహా పురుషులౌతారు. తరతరాలకు తరగని వెలుగౌతారు ఇలవేల్పులౌతారు' వాల్మీకిపై వ్రాసిన గేయం మానవ సామర్ధ్యాన్ని పెంచుకునేందుకు దోహదపడుతుందన్నారు. మహర్షి వాల్మీకిని ఆదికవి అని పిలుస్తారన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య, గిరిజన సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల శాఖ గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి చిత్ర పటానికి గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, క్రాఫ్ట్ మాస్టర్ ఎమ్.కనకారావు, పాఠకులు యెస్.కె.భాజీ ఖానా, కార్ల మార్క్స్, రాజేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** సంస్కృత భాషలో ఆదికవి, శ్రీరాముని చరితను రసరమ్యంగా లిఖించి రామాయణాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిడిఒ విష్ణుప్రసాద్, మాజీ ఎంపిపి మైలమాల కాంతారావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **విజయవాడ :** సత్య నారాయణ పురంలోని చిత్త రంజన్ గ్రేడ్–2 శాఖ గ్రంథాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

విజయవాడలో 'భగవంత్ కేసరి' టీమ్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో భగవంత్ కేసరి చిత్ర యూనిట్ సందడి చేసింది. భగవంత్ కేసరి చిత్రం చైల్డ్ అబ్యూజింగ్ వల్ల పడే ఇబ్బందులు గురించి తెలిపే ఒక మంచి మెసేజ్ ఓరియంటెడ్ చిత్రమని ఆ చిత్ర కథానాయకురాలు శ్రీ లీల తెలిపారు. ఈ చిత్రం కచ్చితంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని, ప్రతి ఒక్కరు తమ సినిమాని ఆదరించాలని ఆమె కోరారు. నందమూరి బాలకష్ణ, హీరోయిన్స్ శ్రీ లీల, కాజల్ జంటగా నటించిన భగవంత్ కేసరి చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా నగరంలోని ప్రముఖ హోటల్లో ఆ చిత్ర బందం సందడి చేసింది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ లీల మాట్లాడుతూ చిత్రానికి ఇంతటి ఘనవిజయం అందించిన తెలుగు ప్రేక్షకులకు తన కతజ్ఞతలు తెలిపారు. కెరియర్ తొలి రోజుల్లోనే బాలకష్ణ లాంటి పెద్ద నటుడుతో నటించడం తన అదష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు. తక్కువ సమయంలో మా చిచ్చా... హీరో బాలకష్ణతో నటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కథ విన్నప్పుడు చాలా ఎక్సైటింగ్ ఫీలయ్యానని అన్నారు. ఇందులో తన క్యారెక్టర్ చాలా విభిన్నమైనదని... ఈ చిత్రంలో తొలిసారిగా ఫైట్స్ చేయడం చాలా థ్రిల్లింగ్ అనిపించిందన్నారు. ఇలాంటి అవకాశం ఇచ్చినందుకు దర్శకుడు అనిల్‌కి తన కతజ్ఞతలు తెలిపారు. తదనంతరం దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ ఈ కథ రాసేటప్పుడే బాలకష్ణ హీరో అనుకొని రాశానని చెప్పారు. పెళ్లి సందడి చిత్రంలో శ్రీ లీల యాక్టింగ్ చాలా బాగా అనిపించిందన్నారు. అప్పుడే ఈ చిత్రానికి తనే కరెక్ట్ నటి అని ఫిక్స్ అయ్యాను అని చెప్పారు. ఇప్పటివరకు ఏడు చిత్రాలు తీశాను. అన్ని ఘన విజయం సాధించాయి.



ప్రేక్షకులకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. చిత్రాలు సక్సెస్ వచ్చినప్పుడే మరింత జాగ్రత్త భయం పెరుగుతుందన్నారు. నెక్ట్స్ చిత్రం ఒళ్లు దగ్గర పెట్టుకొని చేయాలి అనుకుంటానని చెప్పారు. ఈ కథ రాసేటప్పుడు ఫిక్స్ అయ్యాను చిత్రం విజయం అవుతుందని చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. విలేకరుల సమావేశంలో నటుడు మురళి, నిర్మాతలు సాహూ గారపాటి సాయికృష్ణ పాల్గొన్నారు.